క్లుప్తంగా

లేపాక్షి ఎంపోరియంలో 'థీమెటిక్ ఎగ్జిబిషన్'

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): లేపాక్షి ఎంపోరియంలో మంగళవారం నుంచి 11వ తేదీ వరకూ థీమెటిక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ ఎం.బాలసుబ్రహ్మణ్యంరెడ్డి ఒక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో హస్తకళల తయారీదారులే నేరుగా అమ్ముకుంటారు. వైట్‌వుడ్ బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, లెదర్ పప్పెట్, కళంకారి వస్తువులు విక్రయించుకుంటారు. అలాగే ఇక్కడ దీపావళి సంబంధించి దీపాలను కూడా విక్రయిస్తారని తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జిల్లాలో నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు స్థానిక విజిలెన్స్ కార్యాలయంలో ఆదివారం బహుమతులు అందజేశారు. గత నెల 30వ తేదీ నుంచి ఈ నెల ఐదో తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా విజిలెన్స్ వారోత్సవాలను ఇన్‌చార్జి ఎస్పీ కె.కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'అవినీతి వద్దని చెబుదాం.. జాతికి అంకితమవుదాం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీషు మీడియం విభాగాల్లో పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు అందించారు. కార్యక్రమములో డీఎస్పీ పి.ముత్యాలనాయుడు, కళాశాల అధ్యాపకులు ఆర్.శ్రీనివాసరావు,ఆర్ఎస్‌వీవీ.రాణి, పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.నాగేశ్వరరావు, శ్రీ సూర్య కిరణ్, విజిలెన్స్ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు మృతి తీరని లోటు



ఈలిశ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చందన నాగేశ్వర్

కడియం: మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు పొట్టిలంక గ్రామానికి చెందిన ఈలి శ్రీనివాసరావు మృతి పార్టీకి తీరనిలోటని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ కొనియాడారు. ఆదివారం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి ఆయన కుమార్తె పొట్టిలంక ఉప సర్పంచ్ ఈలి రోహిణిని ఆయన పరామర్శించారు. శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాప్ డైరెక్టర్ భీమిరెడ్డినాగేంద్ర, సర్పంచ్ కొత్తపల్లి సత్యవతి వెంకటేశ్వరరావు, వార్డుమెంబర్లు వాస వీరభద్రరావు, కామిరెడ్డిరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ప్రకాశం నగర్: జిల్లా బ్రాహ్మణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి సంబంధించిన స్కాలర్‌షిప్పుల పంపిణీ కార్యక్రమం ఆదివారం స్థానిక గోదావరి గట్టున ఉన్న మల్లిగ సత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దంతుర్తి సత్యప్రసాద్ అధ్యక్షత వహించారు. పెద్దింటి రామం, బుద్ధవరపు చక్రవర్తి, దంతుర్తి వీరభద్రం, సుధాకర్, ఐసీడీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దంతుర్తి కుటుంబం సాయం కారణంగానే విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా ట్రస్టు కోశాధికారి గాడేపల్లి సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి మంత్రిప్రగడ వేణుగోపాల్, హోతా శర్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్టు



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిల్స్, అరెస్టు చేసిన వ్యక్తితో ఎస్ఈబీ సిబ్బంది

రాజమహేంద్రవరం రూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కాతేరు గ్రామానికి చెందిన కొల్లి రాజశేఖర్‌ను అరెస్టు చేసినట్టు ఎస్ఈబీ రాజమహేంద్రవరం నార్త్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.వి.రమణ తెలిపారు. అతని వద్ద నుంచి 650 ఎంఎల్ మూడు బీర్ బాటిల్స్, 180 ఎంఎల్ ఆరు మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

టీడీపీ, జనసేన నిరసన

ధవళేశ్వరం: రాష్ట్రంలో ఎస్సీలపై దౌర్జన్యాలు పెచ్చుమీరాయని రాజమహేంద్రవరం రూరల్ టీడీపీ ఎస్సీ సెల్, జనసేన నాయకులు విమర్శించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో పాతగొడవల నేపథ్యంలో ఓ దళిత యువకుడిపై అమానుషంగా ప్రవర్తించిన తీరుపై ఆ పార్టీల నాయకులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి తలారి మూర్తి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి జలాది కృష్ణారావు, రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి సింగ్ సురేంద్ర, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి బిరా జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ది హ్యాపీ స్ట్రీట్ పార్కు ముఖ ద్వారం



సెల్ఫీ పాయింట్



ది హ్యాపీ స్ట్రీట్ పార్కు డ్రోన్ వ్యూ

అద్భుతంగా.. ఆకట్టుకునేలా..

- పచ్చని చెట్ల మధ్య ది హ్యాపీ స్ట్రీట్ పార్కు
- రూ.2.8 కోట్లతో ఆధునీకరణ
- సందర్శకులకు అన్ని వసతులు

రాజమహేంద్రవరం సిటీ: పచ్చని చెట్లు, ప్రశాంతమైన వాతావరణంలో ది హ్యాపీ స్ట్రీట్ పార్కును అద్భుతంగా తీర్చిదిద్దారు. రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.2.80 కోట్లతో ఆధునీకరించారు. నగరంలోని ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాల సమీపంలో పరమహంస యోగానంద మార్గ్‌లో ఈ పార్కును ఏర్పాటు చేశారు. పార్కులో నిటారుగా పెరిగిన భారీ చెట్లను తొలగించకుండా పర్యావరణ హితంగా ఉండేలా ఆధునిక వసతులతో సిద్ధం చేశారు. సరికొత్త హంగులతో నగరంలో ఎక్కడా లేని విధంగా అందరినీ ఆకట్టుకునేలా పార్కును తయారు చేశారు. తేనెపట్టు ఆకారంలో ఉండే హనీ కోంబ్ సిటింగ్, సందర్శకులు కూర్చునేందుకు రెండు పరిగొల్లాలు, రెండు ప్రత్యేక సర్కిలర్ సిటింగ్ ఏరియాలు, రెండు ట్రీ సిటింగ్ ఏరియాలు ఉన్నాయి. ఆర్నమెంటల్ లైటింగ్, ఒక జిగ్‌జాగ్ సిటింగ్ ఏరియా, ప్రత్యేక ఆకారంలో వైండింగ్ బ్రిడ్జి, ఒక సెల్ఫీ పాయింట్ కూడా ఉంది. నగరంలో మొట్టమొదటి సారిగా కర్వీలీనియర్ పాత్ వే ఏర్పాటు చేశారు. అందరికీ సదుపాయంగా ఉండేలా ప్రత్యేక వాకింగ్ ట్రాక్‌ను వేశారు. పార్కు చుట్టూ లోపలి భాగంలో పూల మొక్కలతో గ్రీనరీగా ఉంచారు. పార్కులో ప్రత్యేకంగా ఉండేలా గడ్డిని పెంచారు. వీటితో పాటు సందర్శకుల తిను బండారాలు అందించేందుకు నాలుగు ఫుడ్ కోర్టులు పెట్టించారు.



పరిగొల్లా సిటింగ్ ఏరియా

ప్రత్యేక హంగులతో ఏర్పాటు



పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. భారీ చెట్లను తొలగించకుండా పార్కును ఆధునీకరించాం. మొట్టమొదటి సారిగా కర్వీలీనియర్ పాథ్ వే ఏర్పాటు చేశాం, నగరంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక హంగులతో ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రజలకు అన్ని వసతులు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం.
– దినేష్‌కుమార్ కమిషనర్ నగర పాలక సంస్థ

తెలుగు విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

కడియం: బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని కడియం చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి కళాసేవా సమితి అధ్యక్షుడు అడపా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక మినర్వా పబ్లిక్ స్కూల్లో కళాసేవా సమితి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి అధినేత సీహెచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్రీనివాసరావు, వ్యవస్థాపకులు డాక్టర్ దేవరపు నీలకంఠరావు మాట్లాడుతూ గతం ఎంతో చరిత్ర ఉన్న తెలుగు విశ్వవిద్యాలయం ప్రభుత్వ ఆదరణ లేక వెలవెలపోతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మన మాతృభాష అయిన తెలుగుకి పెద్దపీట వేస్తూ విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో చెళ్లపిళ్ల కమిటీ సభ్యులు బోణం సత్యనారాయణ, తమ్మిశెట్టి ప్రసాద్, ఉంగరాల వీరభద్రరావు, ఉప్పులూరి చిట్టయ్య, బొర్రా రామకృష్ణ, కొత్తూరు కృష్ణ, బొమ్మిరెడ్డి కృష్ణమూర్తి, కే రవిబాబు, అన్యం దొరబాబు, చిలుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు 2,653 దరఖాస్తులు



ప్రత్యేక ఓటరు నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత



ఆల్కాట్‌తోట పోలింగ్ బూత్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న బీఎల్‌వోలు, సూపర్‌వైజర్ రామం

రాజమహేంద్రవరం సిటీ: 18ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ మాదవీలత పిలుపునిచ్చారు. నగరంలో ఆదివారం జరిగిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నగరంలో 232 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో 1958 దరఖాస్తులు స్వీకరించినట్టు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సత్యవేణి తెలిపారు. శనివారం నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణలో ఫారం–6కు 430, ఫారం –7కు 107, ఫారం 8కు 144, ఫారం 6బికు 14 మొత్తం 695 దరఖాస్తులు అందాయన్నారు. ఆదివారం ఫారం 6కు 758, ఫారం 7కు 127, ఫారం 8కు 1059, ఫారం 6బికు 14 మొత్తం 1958 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

రూరల్ నియోజకవర్గంలో 1,559

రాజమహేంద్రవరం రూరల్: నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో ఓటర్ల నమోదు సమ్మరీ రివిజన్ స్పెషల్ క్యాంపెయిన్లు నిర్వహించినట్టు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి సరళవందనం తెలిపారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలు, కొత్త దరఖాస్తులు 1559 స్వీకరించామన్నారు. 853 ఫారం–6, 71 ఫారం –7, 621 ఫారం–8, 14 ఫారం 6బీ దరఖాస్తులు బీఎల్‌వోలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఓటరు నమోదు అధికారిలు, తహసీల్దార్లు పైడి చిన్నారావు, సుజాత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

అన్నసమారాధనలు



అన్నవితరణ చేస్తున్న ఎంపీ భరత్, వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు

సీటీఆర్ఐ: శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా నగరంలో పలు చోట్ల ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్‌విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, పాల్గొని వడ్డన చేశారు. జగన్మాత అన్న ప్రసాదాన్ని స్వీకరించడం అంటే అమ్మ ఆశీస్సులు అందినట్లేనని వారు అన్నారు. నగరంలోని మెయిన్ రోడ్డు రోజ్ మిల్క్ సెంటర్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోనూ, 14వ వార్డు మంగళవారపు పేట కొబ్బరి కాయల మార్కెట్ వద్ద కనకదుర్గమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ జరిగింది. కొబ్బరి కాయ మార్కెట్‌లో ఆ వార్డు ఇన్‌చార్జి, మాజీ కార్పొరేటర్ పెంకే సురేష్, సుధారాణి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ భరత్, వైఎస్సార్ సీపీ అర్బన్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు భక్తులకు అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంకే సురేష్, పెంకే సుధారాణి, బిల్డర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల రక్షణకు చట్టాలు తెచ్చిన ఘనత వైఎస్సార్‌దే..

- ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రవికృష్ణ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో దేశంలోనే మొట్టమొదటిసారిగా వైద్యులపై, ఆసుపత్రులపై దాడుల నిరోధానికి చట్టం తీసుకువచ్చారని ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ అన్నారు. స్థానిక ఐఎంఏ హాలులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, ఆసుపత్రుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, ఇటీవల ఆసుపత్రులు, వైద్యులపై భౌతిక దాడులు దేశవ్యాప్తంగా పెరిగి పోతున్నాయన్నారు. వాటిని నివారించి వైద్యులు తమ సేవలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు, చట్టాలు తక్షణం తీసుకురావాలన్నారు. ఇటీవల కేరళలో వైద్యురాలు వందనాదాస్ హత్యకు గురైన నేపథ్యంలో కేరళలో వైద్య రక్షణ చట్టాన్ని కఠిన తరం చేస్తూ గత నెలలో చట్ట సవరణ చేశారన్నారు. ఇక్కడ కూడా చట్టాలను కఠినతరం చేయాలని కోరారు. వైద్యులపై కేసులు నమోదుకు నిర్దిష్ట నియమావళి ఉండాలన్నారు. ఆసుపత్రుల్లో రోగులు చనిపోయిన సందర్భాలలో, చికిత్సలలో లోపాలపై వైద్యులపై వైద్య నిర్లక్ష్యం కేసులు నమోదు చేసే సమయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వైద్యులపై నిర్లక్ష్యం ఆరోపణలపై కేసులు నమోదు చేసినప్పటికీ, వారిని అరెస్టు చేయడానికి ఆస్కారం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం అమలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ జేసీ.నాయుడు, ఇమ్మిడియట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిధర్, రాజమహేంద్రవరం ఐఎంఏ శాఖ అధ్యక్షులు డాక్టర్ గురు ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ పిడుగు విజయ భాస్కర్, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి డాక్టర్ ప్రియాంక అనుసూరి పాల్గొన్నారు.

9 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్



సమావేశంలో పాల్గొన్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో ఈ నెల 9వ తేదీ నుంచి సచివాలయాల కేంద్రంగా జరగనున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు క్లస్టర్ల వారీగా ప్రణాళిక తయారు చేస్తున్నట్టు వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి ప్రకటించారు. ఆదివారం ఈ మేరకు క్లస్టర్ ప్రెసిడెంట్లు, జేసీఎస్ ఇన్‌చార్జిలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ మార్గాని భరత్ రామ్, సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ జారీ చేసిన మార్గదర్శకాలు, సచివాలయాల వారీగా నిర్వహించాల్సిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.

వృద్ధులకు పింఛన్ల పంపిణీ



పింఛన్లు అందిస్తున్న క్లబ్ సభ్యులు

సీటీఆర్ఐ: వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ఆనందా గార్డెన్స్‌లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన ఆదివారం వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మసరం సూర్యనారాయణ ప్రతి నెలా క్రమం తప్పకుండా వృద్ధులకు పింఛన్లు అందిస్తున్న క్లబ్ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు, కార్యదర్శి గుబ్బల గంగా భవానీని అభినందించారు. వెల్‌నెల్ సెంటర్ సభ్యుల సహకారంతో దివ్యాంగుడుకి వీల్‌చైర్‌ని అందించారు. 80 మంది వృద్ధులకు రూ.500 చొప్పున రూ.40వేలు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌కేఆర్‌లో కందుకూరి రాజ్యలక్ష్మి జయంతి

కంబాలచెరువు: స్థానిక ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కందుకూరి రాజ్యలక్ష్మి జయంతిని ఆదివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జేడీ డాక్టర్ చప్పిడి కృష్ణ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కందుకూరి రాజ్యలక్ష్మి చిన్న వయసులో వివాహం చేసుకున్నప్పటికీ భర్త ద్వారా విద్యనభ్యసించారన్నారు. ఆమె స్వయంగా కీర్తనలు రాసి స్వపరిచి అనాథలైన అబలలకు వాటిని నేర్పి వీరేశలింగంపంతుల సంస్కరణలకు సహకారం అందించి ఆదర్శ గృహిణిగా నిలిచారన్నారు. ఆ పుణ్య దంపతుల ఆశీస్సులతోనే ఈ కళాశాలలో ఇంత మంది బాలికలు విద్యను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కమిటీ సిడెంట్ లక్ష్మీనారాయణ, సెక్రటరీ ఎం.మురళీకృష్ణ, మాజీ కార్పొరేటర్ బీవీవీ శ్రీహరిరావు, వైస్ ప్రిన్సిపల్ కేఎస్ రత్నకుమార్ పాల్గొన్నారు.

ఆనంద వనంలో..

ప్రకాశం నగర్: సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం సతీమణి కందుకూరి రాజ్యలక్ష్మి జయంతిని ఆదివారం స్థానిక ఆనంద వనంలోని కందుకూరి సమాధుల వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హితకారిణి సమాజం దేవదాయ శాఖ సహాయ కమిషనర్ సీహెచ్ రాధ, ఎస్‌కేఆర్ కాలేజీల సిబ్బంది సమాధులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం సంఘ సంస్కరణ వెనుక రాజ్యలక్ష్మి తోడ్పాటు ఎంతో ఉందన్నారు. ఆమె భర్త స్థాపించిన వితంతు శరణాలయములోని వితంతువులకు విద్యాబుద్ధులు నేర్పి ఆదరించిన గొప్ప సంఘ సేవకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శశిబాల, విద్యా ప్రతిమ, రాజ్యలక్ష్మి ఝాన్సీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఎన్నికల్లో ఎస్ఎన్ఈఏ ఘన విజయం



సమావేశంలో పాల్గొన్న సంఘ నాయకులు

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): బీఎస్ఎన్ఎల్ యూనియన్ ఎన్నికల్లో సంచార నిగమ్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ఘన విజయం సాధించిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక రివర్‌బేలో ఏపీ 23వ సర్కిల్ సమావేశాన్ని కె.లింగమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫీసర్స్ అసోసియేషన్ మధ్య జరిగిన ఎన్నికల్లో ఎస్ఎన్ఈఈ విజయం సాధించి ఏకైక గుర్తింపు పొందిన అసోసియేషన్‌గా అవతరించిందన్నారు. ఆలిండియా జనరల్ సెక్రటరీ అడసోల్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఢిల్లీ స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ జీఎం పలివేల రాజు, మనీష్ సమాధియా, తాతబాబు, పీఆర్ఓ వాసు తదితరులు పాల్గొన్నారు.

250 మందికి వైద్య పరీక్షలు

రాజమహేంద్రవరం రూరల్: పిడింగొయ్యి వెంకటగిరిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు కె.ప్రసూనంబ, ఎస్ఆర్ మహేష్, మనోజ్ చంద్ర, కె.దివ్య, కె.కిషోర్, జయరాంచంద్ర, నికితచంద్ర 250 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు సత్యనారాయణ, ప్రసాద్‌రెడ్డి, మార్నివాసుదేవ్, కేదారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదానశిబిరం నిర్వహించగా ట్రస్టు సభ్యులు, ఇతర సభ్యులు రక్తదానం చేసినట్టు ట్రస్టు నిర్వాహకులు టి.రవి తెలిపారు.

నేడు వైద్యశిబిరాలు

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో ధవళేశ్వరం -3(రాజమహేంద్రవరం రూరల్), సంపత్ నగరం (రాజానగరం)లలో విలేజ్‌హెల్త్ క్లినిక్‌లలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు.

ఆకట్టుకున్న జ్యూయలరీ ప్రదర్శన



జ్యూయలరీ ప్రదర్శనను తిలకిస్తున్న రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి

ప్రకాశంనగర్: జేకే గార్డెన్‌లో ఆదివారం ప్రారంభమైన జ్యూయలరీ ప్రదర్శన మహిళాలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో అరేవీకా, రాజేష్ జ్యూయలర్స్, వేగా జ్యూయలర్స్, ఆర్ఎస్ గోల్డ్ జ్యూయలర్స్, కాశేపల్లి జ్యూయలర్స్, పీఎంకే జ్యూయలర్స్, శాండీ జ్యూయలర్స్, స్వర్ణ శ్రీ, శ్రీదేవి జ్యూయలర్స్, గుప్తా జ్యూయలర్స్, నేహా కలెక్షన్స్, పీఎంజే, శ్రీకృష్ణ, శ్రీయస్, కళాష జ్యూయలర్స్ తదితర సంస్థలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి రుడా మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి, గుడూరి రాధిక, కొత్త విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారం వరకూ ఈ జ్యూయలరీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

సాక్షి-సినిమా



రాజమహేంద్రవరం

శ్యామల:	మాఊరిపొలిమేర-2
సూర్యమినీ:	ఘోస్ట్
సూర్యప్యాలెస్:	నరకాసుర
స్వామి:	టైగర్ నాగేశ్వరరావు
శివజ్యోతి:	మాఊరిపొలిమేర-2
అనుశ్రీ:	భగవంతకేసరి
రాజా:	శంకర్‌దాదా ఎంబీబీఎస్
అశోక:	భగవంతకేసరి
ఊర్వశి:	క్రీడాకోలా
రంభ:	విధి,ఘోస్ట్
మేనక:	మ్యాడ్
అప్సర:	లియో
నామవరం	
వీఎస్ మహల్:	క్రీడాకోలా
ధవళేశ్వరం	
మురళీకృష్ణ:	మాఊరిపొలిమేర-2
కడియం	
వెంకటసూర్య:	క్రీడాకోలా, నరకాసుర

ఓఎన్‌జీసీ రామారావుకు నివాళులు



ఓఎన్‌జీసీ రామారావు మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న చందన నాగేశ్వర్

ధవళేశ్వరం: వైఎస్సార్ సీపీ నాయకుడు నంబూరి రవిని కలిసి వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ కో–ఆర్డినేటర్, పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ ఓదార్చారు. నంబూరి రవి తండ్రి ఓఎన్‌జీసీ రామారావు శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చందన నాగేశ్వర్ గ్రామానికి చేరుకొని రామారావు భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీరంగం బాలరాజు, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, ముత్యాల జాన్, ఎల్వీ ప్రసాద్, గూటం రాజు, జంగా కిషోర్, దుర్గాప్రసాద్, తులసి తదితరులు ఉన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామికి పూజలు

మధురపూడి: కోరుకొండలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాలే కాకుండా కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు దేవస్థానం అన్నసమారాధన నిర్వహించింది. తాళ్లపూడి తాహసీల్దార్ మాధవి స్వామివారిని దర్శించుకున్నారు.